క్లుప్తంగా

కరాటే క్రీడాకారులకు అభినందన



కరీంనగర్‌స్పోర్ట్స్: కర్ణాటకలోని శివమొగ్గలో ఈనెల 9,10న జరిగిన 6వ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్ గోజుర్యు కరాటే సంస్థకు చెందిన 14 మంది విద్యార్థులు 11 గోల్డ్ మెడల్స్, 12 సిల్వర్ మెడల్స్ సాధించారు. విద్యార్థులు, కోచ్ సురభి వేణుగోపాల్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ మహిపాల్, జి జనార్దన్ రెడ్డి, డీవైఎస్ఓ శ్రీనివాస్, కరాటే ఇన్‌స్ట్రక్టర్లు ఏ సంజీవ్, ఎస్ అర్జున్, ఇంద్ర సురభి, అన్వేష్ సురభి, ఎస్ వినేష్, ఎస్ అరుణ్, సయ్యద్ గులాం హుస్సేన్, శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

శ్రీధర్‌బాబుకు గౌరవం దక్కడంపై హర్షం

కరీంనగర్ కార్పొరేషన్: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు దేశంలోనే అరుదైన గౌరవం దక్కడంపై కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదుచేసిన శ్రవణ్ కుమార్ కుటుంబసభ్యులు

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ వేధింపులతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న చొప్పదండికి చెందిన కడారి శ్రావణ్‌కుమార్ కేసులో న్యాయం చేయాలని కోరుతూ... గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌లో శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగి నెలరోజులు గడుస్తున్నా.. నిందితులను అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కరీంనగర్ పోలీసు అధికారులపై చర్యలు చేపట్టాలని శ్రవణ్ కుమార్ తండ్రి కడారి నర్సింగం, తల్లి విజయ, సోదరి కడారి వనజ ఫిర్యాదు చేశారు.

రేపు పంచాయతీరాజ్ సంఘటన సమావేశం

కరీంనగర్ కార్పొరేషన్: రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా స్థాయి సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు సంఘటన్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్ తెలిపారు. డీసీసీ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి పార్టీ ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

భారీ జాతీయ జెండాతో ర్యాలీ



రేకుర్తిలో జాతీయ జెండాతో ప్యారడైజ్ విద్యార్థుల ర్యాలీ

కొత్తపల్లి: రేకుర్తి ప్యారడైజ్ పాఠశాల విద్యార్థులు బుధవారం వేయి మీటర్ల పొడవైన జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కొత్తపల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే దేశభక్తి అలవర్చుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదుగుతూ దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్యారడైజ్, సెయింట్ జార్జ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పోతిరెడ్డి ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి నింపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే వ్యక్తిత్వ వికాస పునాదులు



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

కరీంనగర్: పాఠశాలస్థాయి నుంచే అక్షర జ్ఞానంతోపాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన నాయకత్వ లక్షణాలు, సంస్కారం, వినయం, వివేకం, మాటతీరు, సద్గుణాలు లాంటి లక్షణాలకు పునాదులు పడాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం జాన్సన్ గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పాఠశాల ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య బద్ధంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కల్చరల్, గేమ్స్ ప్రతినిధులను ఎన్నుకోవడం వల్ల చిరుప్రాయం నుంచే ప్రజాస్వామ్య స్ఫూర్తి బలపడుతుందన్నారు. మాజీ కార్పొరేటర్ భూమాగౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. సంతోష్‌రెడ్డి, హరికృష్ణ, మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాష్టమి వేడుకల్లో అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి



శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో సెయింట్ జార్జ్ చైర్మన్ ఫాతిమారెడ్డి

ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు

కొత్తపల్లి: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్, కిసాన్‌నగర్‌లోని అల్ఫోర్స్ హైస్కూల్, భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో గురువారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు రాధ, గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ సెయింట్ జార్జ్ పాఠశాలలో..

కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సీబీఎస్ఈ), సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ (సీబీఎస్ఈ) పాఠశాలల్లో గురువారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. సెయింట్ జార్జ్ చైర్మన్ డా.పి.ఫాతిమారెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణుడి ప్రాధాన్యం తెలిపేలా వివిధ భక్తిపాటలపై చిన్నారులు చేసిన శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్స్ భార్గవ్, ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ కోరా జాన్సన్‌లో..

కరీంనగర్: నగరంలోని కోరా, జాన్సన్ పాఠశాలల్లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణ, గోపిక, రాధ వేషధారణతో నృత్యాలు, శ్లోకాలు, పాటలు, నాటికలతో అలరించారు.

☛ పారమితలో..

కరీంనగర్: నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో విద్యార్థులు చేసిన నృత్యాలు చేసి ఆకట్టుకున్నాయి. చిన్నారులు ఉట్టి కొట్టే పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు, పాఠశాల డైరెక్టర్లు అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, రాకేశ్, వీయు. ఎం.ప్రసాద్, టీఎస్‌వీ. రమణ, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలా జీ, కవితా ప్రసాద్, గోపీకృష్ణ, ఎం. శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

☛ సిద్ధార్థలో..

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థలలో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అంతకుముందు ఈ వేడుకలను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి వేడుకలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.



వేషధారణలో చిన్నారులు



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు

సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థల పరిశీలన

కొత్తపల్లి: కరీంనగర్ నగరంలో కొత్తగా 3 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను గురువారం కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమేశ్‌బాబు పరిశీలించారు. నగరంలోని ఆర్అండ్‌బీ ఎస్ఈ కార్యాలయ ప్రాంగణం, జిల్లా పశు వైద్యశాల, మహాత్మా జ్యోతిబాపూలే మైదానం, జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణ, కలెక్టరేట్ ప్రాంగణం, ఆటోనగర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. నగరంలో ప్రస్తుతమున్న విద్యుత్ సబ్ స్టేషన్లపై ఓవర్ లోడ్‌ను తగ్గించేందుకు కొత్తగా 3 సబ్ స్టేషన్లు నిర్మించనున్నట్లు ఎస్ఈ తెలిపారు. ఇందులో ఒకటి ఇండోర్ సబ్ స్టేషన్ కాగా.. మరో రెండు ఓపెన్ సబ్ స్టేషన్లు. పరిశీలించిన స్థలాల్లో మూడు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయనున్నారు. ఎన్పీడీసీఎల్ డీఈ జంపాల రాజం, ఈఈ శ్రీనివాస్, ఏడీఈలు అంజయ్య, శ్రీనివాస్, లావణ్య, కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ నరేందర్ పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న అర్చకులు

కరీంనగర్ కల్చరల్: భగత్‌నగర్‌లోని హరిహర పుత్ర శ్రీఅయ్యప్పస్వామి దేవస్థానంలో వేద పండితుడు పురాణం మహేశ్వర శర్మ ప్రత్యేక పర్యవేక్షణలో శ్రీఅభయాంజనేయస్వామి, కాళీయమర్దన శ్రీకృష్ణుడి విగ్రహం, జంట నాగుల ప్రతిమల విగ్రహాల ప్రతిష్ఠ గురువారం వైభవంగా జరిగింది. దేవాలయ చైర్మన్ యాగండ్ల అనిల్‌కుమార్‌గౌడ్, ఈవో కాంతారెడ్డి, ధర్మకర్తల సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

★ 26 నుంచి ఒకోలోప్లాస్టీ సేవలు ప్రారంభం

కొత్తపల్లి(కరీంనగర్): రేకుర్తిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మడేకర్ ఉదార కంటి ఆస్పత్రిలో ఈనెల 26 నుంచి మెల్లకన్ను, ఒకోలోప్లాస్టీ సేవలు ప్రారంభిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం ప్రతీనెల ఒకరోజు అందుబాటులో ఉంటుందన్నారు. చిన్న పిల్లల్లో కంటి సమస్యలు మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో లేని సర్జికల్ రెటీనా సేవలు కూడా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

★ 22న జిల్లా స్థాయి యోగాసన పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్: స్థానిక ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని యోగా హాల్‌లో 22న కరీంనగర్ జిల్లా స్థాయి సీనియర్స్ యోగాసన ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ రవీందర్ సింగ్, నాగిరెడ్డి సిద్ధారెడ్డి ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహించనున్నామని, ఆసక్తి ఉన్నవారు జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డుతో 22న ఉదయం 9 గంటలకు కోచ్‌లు వి. కిష్టయ్య, పి.రామకృష్ణ వద్ద ఎంట్రీ నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8985275068, 7893434 987, 9177948868 నంబర్లు సంప్రదించాలన్నారు.

★ పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి, టీజీఈజేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం టీఎన్‌జీవో భవన్‌లో ఆవిష్కరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ ప్రధాన కార్యదర్శి మడిపల్లి కాళిచరణ్, లక్ష్మణరావు, కిరణ్‌కుమార్, రాజేశ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామస్వామి, శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, పత్రికా సంపాదకవర్గ సభ్యులు జమీల్, తదితరులు పాల్గొన్నారు.

★ 17న జిల్లా అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

కరీంనగర్‌స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో 17న కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా జూనియర్స్ అథెటిక్స్ బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు నందెల్లి మహి పాల్ తెలిపారు. జిల్లాస్థాయిలో రాణించిన క్రీడాకారులను 30, 31 తేదీల్లో మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, జిల్లాస్థాయి ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, జిల్లా స్థాయి పోటీలకు రూ.వంద, రాష్ట్ర స్థాయి పోటీలకు రూ.రెండువందల ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 8 గంటలకు క్రీడా పాఠశాలలో రిపోర్ట్ చేయాలన్నారు.

★ 16న శ్రీకృష్ణ మందిరంలో పూజలు

కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లోని సాయినగర్ శ్రీమురళీకృష్ణ ఆలయంలో 16న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం గోమాత పూజ, 9 గంటలకు ఫల పంచామృతాలతో అభిషేకం, సర్వదర్శనం సాయంత్రం శ్రీకృష్ణ, రాధ గోపికల వేషధారణలతో శోభాయాత్ర ఉంటుందని, రాత్రి 12 గంటలకు 108 ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించనున్నామని వివరించారు.

★ రేపు మాంసం విక్రయంపై నిషేధం

కరీంనగర్ కార్పొరేషన్: ఈనెల 16న కృష్ణాష్టమి సందర్భంగా మేకలు, గొర్రెలు, ఎద్దుల మాంసం విక్రయాలు నిషేధమని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఎవరైనా మాంసం విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

★ ఫోన్ అందజేత

కరీంనగర్‌రూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన రెండ్ల పద్మ తన ఒప్పో ఫోన్‌ను ఈనెల 12న బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వద్ద పోగొట్టుకోగా.. కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా వరంగల్‌లో ఉన్నట్లు కనుక్కొని పోలీసులు రికవరీ చేశారు. గురువారం పద్మకు సీఐ అప్పగించారు.

★ జాతీయ జెండాలు పంపిణీ



విద్యానగర్(కరీంనగర్): ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించాలని ప్రధాని పిలుపు మేరకు గురువారం కరీంనగర్ గీత భక్త సమాజం జాతీయ జెండాలను పంపిణీ చేసింది. బండ సత్తయ్య, ఉప్పల రామేశం తదితరులు పాల్గొన్నారు.

★ కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేశ్

కరీంనగర్ కార్పొరేషన్: కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా నగరంలోని మారుతినగర్‌కు చెందిన కోల రమేశ్ నియమితులయ్యారు. గురువారం జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్ నియామక ఉత్తర్వులు అందజేశారు.

★ రజక సంఘం జిల్లా కమిటీ రద్దు

కరీంనగర్‌టౌన్: తెలంగాణ రజక సంఘం జిల్లా కమిటీని రద్దుచేస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ తెలిపారు. రజక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ... రజకుల మౌలిక డిమాండ్ల సాధన కోసం పునర్నిర్మాణ కమిటీలను వేస్తూ రాష్ట్రంలో 14 జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా కమిటీని రద్దు చేస్తున్నామని, వారంరోజుల్లో అన్ని మండలాల నాయకులతో కలిసి జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఎమ్మెల్యే బసవరాజ్ సారయ్య సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. వచ్చే వర్షాకాల సమావేశాలలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ట్యాంక్ బండ్‌పై సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు. సమావేశంలో సుంకరి రాజేందర్, లింగంపల్లి సమ్మయ్య, గూడెం సమ్మయ్య, నేరెళ్ల లక్ష్మణ్, వీధిర వెంకటేశ్, గంగిపల్లి రాజు, జంగాలపల్లి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

★ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



కరీంనగర్: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ.. పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. పెండింగ్ డీఏలను, బిల్లులను విడుదల చేయాలని, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించి డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవోలు, డైట్ లెక్చరర్, ప్రభుత్వ కళాశాలలు లెక్చరర్లు,కళాశాలల అధ్యాపకుల ఖాళీల్లో శాశ్వత నియామకాలు చేపట్టాలన్నారు. ఈనెల 23న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద యూఎస్పీసీ ఆధ్వర్యంలో మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్య, రాజమల్లు, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కరీంనగర్ కార్పొరేషన్ : నగరంలోని ప్రధాన రహదారుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. కమాన్ చౌరస్తా నుంచి బస్‌స్టేషన్‌వరకు మెయిన్ రోడ్డుపై ఉన్న స్మార్ట్ లైట్లు పూర్తిగా వెలగడం లేదు. బస్‌స్టేషన్ నుంచి తెలంగాణచౌక్ వరకు ఉన్న వీధిదీపాలు అక్కడొకటి, ఇక్కడొకటి అన్నట్లుగా వెలుగుతున్నాయి. దీనితో రాత్రివేళ మెయిన్ రోడ్లు అంధకారంగా మారుతున్నాయి. రోడ్డువెంట ఉన్న షాప్‌లకు సంబంధించిన లైట్లే ఆధారమవుతున్నాయి. నగరపాలకసంస్థ అధికారులు చర్యలు తీసుకొని, అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాలి.

– సంపత్, బోయవాడ

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
అయూబ్‌ఖాన్, ఏఈ, 9849907543

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94400 77555

చెస్, యోగా పోటీల్లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్

కరీంనగర్‌స్పోర్ట్స్: భైంసాలో ఈనెల 5,6,7వ తేదీల్లో జరిగిన ప్రాంతస్థాయి రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో కరీంనగర్‌కు చెందిన కపిల్ బాల కుటీర్ సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. చెస్, యోగా జూనియర్ సీనియర్ విభాగంలో ప్రతిభ చాటి జోనల్ లెవెల్ దక్షిణ మధ్య క్షేత్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చెస్ అండర్ 14 విభాగంలో బుర్ర అమృత, పాములపర్తి అనిశ్రీ, యోగా అండర్ 17లో బాదిరెడ్డి షైలీ శ్రీ, వెల్దండి బాల త్రిపురసుందరి, అమ్ముల వనజ, అడిపల్లి రిషిత అండర్ 14 యోగా విభాగంలో జీల వేదాక్షరి, కానవేణి శివాని, హర్షిత, ప్రియదర్శిని, ఎంపికయ్యారు. క్రీడాకారులను గురువారం కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, టీఎన్జీవో డిస్ట్రిక్ ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవో సెక్రటరీ సంఘం లక్ష్మణరావు, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ అనుప్‌కుమార్, సంక్షేమ చారిటబుల్ ట్రస్టీ బల్మూరి కరుణాకర్ రావు, రాజిరెడ్డి, రాజమౌళి, సృజన్‌కుమార్, శ్రీనివాస్, ప్రభు, చంద్ర, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



ప్లేస్‌మెంట్ సెలెక్ట్ అయిన విద్యార్థులు

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్‌లోని ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు గురువారం మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్‌లో 50 మంది విద్యార్థులు పాల్గొనగా రూ.30 వేల వేతనంతో టీం లీడర్ పొజిషన్‌కు ఐదుగురు విద్యార్థులు షార్ట్‌లిస్ట్ అయినట్టుగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర సింగ్, ఏవో రాజశేఖరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి. కిషోర్, ఎంబీఏ విభాగపు అధిపతి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. ప్రవీణ్‌కుమార్, డాక్టర్ జి.సంతోషి, డి.రజితారెడ్డి, మహమ్మద్ ఇలియాస్ అలీ, మహమ్మద్ అజారుద్దీన్, సుప్రియ పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



ఇంటింటి సర్వే చేస్తున్న ఐద్వా నాయకురాళ్లు

కరీంనగర్: ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం నగరంలోని కోతిరాంపూర్, కట్టరాంపూర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా స్థానిక సమస్యలు పరిష్కరించడం లేదని, కోతి రాంపూర్‌లోని డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక ఇళ్లలోకి మురుగు నీరు వస్తోందన్నారు. తలాపుననే మానేరు డ్యాం పెట్టుకొని రోజూ తాగునీరు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని అధికారంలోకి వచ్చి నేటికీ అమలు చేయకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, ఉపాధ్యక్షురాలు ద్యావ అన్నపూర్ణ, గుడికందుల సంధ్య, మంచినీళ్ల లావణ్య, ఉప్పునూటిల క్ష్మి, స్రవంతి, భవాని, రామ, రజిని, మున్నా, అంజలి పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన టీఎన్జీవో నేతలు



ఏసీపీ విజయ్‌తో టీఎన్జీవో నేత శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్: కరీంనగర్ రూరల్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ రామచంద్రరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, సర్దార్ హర్మేందర్ సింగ్, సందీప్ రావు, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రమేశ్ గౌడ్, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.